నాగవరపమ్మ దేవస్థానాన్ని పరిశీలించిన డిఎస్పీ

విశాలాంధ్ర–బిట్రగుంట: బోగోలు మండలం తాళ్లూరుకు వెళ్ళు రోడ్డుమార్గం సమీపంలో శ్రీవారిపాదాలు గుడిలో ఈనెల 20వ తేదీ గుర్తు తెలియని వ్యక్తులు దేవుడి పటాలను దగ్ధం చేసిన సంఘటనకు సంబంధించి బొడ్డు ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కావలి డిఎస్పి శ్రీధర్ విచారణ చేపట్టాడు. విచారణలో భాగంగా గురువారం కావలి సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపారావుతో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించాడు. జరిగిన సంఘటన ఆకతాయిలపనా? ఉద్దేశ్య పూర్వకంగా జరిగిందా! అనే అంశాలపై విచారిస్తున్నామన్నారు. దేవుని పటాలను దగ్ధంచేసి భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వ్యక్తులను విడిచి పెట్టమని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు

నెల్లూరు జిల్లా

శుక్రవారం 22 నవంబరు, 2024. 4 పేజీలు

రోడ్డు రవాణా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషి

చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు

6

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు అన్నారు. గురువారం నెల్లూరు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ గా సన్నపరెడ్డి సురేష్ రెడ్డి ప్రమాణ స్వీకారము చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఆదనపు బస్సు సౌకర్యాలను కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో బస్సు చార్జీలను తగ్గించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామన్నారు. ఏపీఎస్ఆర్టీసీ సంస్థ 7వేలఉద్యోగాలను భర్తీచేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రోడ్డురవాణా సంస్థ నెల్లూరు జోన్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు జోన్ లో ఆర్టీసీ అధికారులతో సమన్వయం చేసుకొని అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో నెల్లూరు జోన్ ను ప్రగతి పథంలో నడిపిస్తామన్నారు. నెల్లూరు జోన్ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ఆయన చెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ ప్రస్తుతం లాభాల బాటలో ఉందనిఈసందర్భంగా ఆయన అధికారులను అభినందించారు. నెల్లూరు జోన్ నుండి మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామనిఅనిచెప్పారు. ఏపీఎస్ఆర్టీసీ నెల్లూరు జోన్ కు అవసరమైన నిధులను ప్రభుత్వం నుండి మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం నీకు అధ్యక్షత వహించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఏపిఎస్ఆర్టిసి నెల్లూరు జోన్ ను అభివృద్ధి పథంలో నడిపించిమంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో 4 సూపర్ లగ్జరీ బస్సులను ఒక ఎక్స్‌ప్రెస్ బస్‌ను రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ ప్రారంభించారు. అంతకుముందు నగరంలోని విఆర్ కాలేజీ మైదానం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ప్రదర్శనగా వెళ్లి ప్రమాణ స్వీకారాన్ని చేశారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, వంశీ రెడ్డి, సన్నపరెడ్డి దయాకర్ రెడ్డి, ఉండపల్లి భరత్ కుమార్ యాదవ్, కర్నాటి ఆంజనేయ రెడ్డి, నాగరాజారెడ్డి హిందూపూర్ శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున యాదవ్ వాకాటి నారాయణ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, గంగినేని కృష్ణయ్య, రాజేశ్వరమ్మ, గోలి మధుసూదన్ రెడ్డి, నెల్లూరు జోన్ ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ మురళి బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన బిడ్డలకు బర్త్ సర్టిఫికెట్

ఆధార్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: ఒకరు ఇద్దరు కాదు వందల సంఖ్యలో గిరిజన విద్యార్థినీ విద్యార్థులు తల్లి తండ్రులతో కలిసి నెల్లూరు మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసానికి తరలి వచ్చారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి పుష్ప గుచ్ఛాలిచ్చారు. కేక్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలుతెలిపి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు స్టడీ కిట్స్ అందచేసే కార్యక్రమంలో భాగంగా ఇందుకూరుపేట మండలంలో దాదాపు 600 మంది గిరిజన బాల బాలికలకు బర్త్ సర్టిఫికేట్స్ ఆధార్ కార్డులు లేని కారణంగా వాళ్ళు ప్రభుత్వ పథకాలకు అనర్హులు అవుతున్నారన్న తన దృష్టికి వచ్చిందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వద్ద వివరాలు ఆరా తీస్తే భారత పౌరులకు ఆధార్ కార్డులా విద్యార్థినీ విద్యార్థుల కోసం జాతీయ స్థాయిలో“అపార్” అనే యూనిక్ ఐడి ప్రవేశపెట్టిందని లేకపోతే స్కూళ్లలో అడ్మిషన్ కూడ కష్టమమని తెలిసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన“అపార్” ఐడి లేకపోతే విద్యార్థులకు ప్రభుత్వం అందచేసే ప్రోత్సాహకాలు అందవని తెలిసాక మనసు కలచి వేసిందన్నారు.అసలే నిరక్షరాస్యత, పైగా స్థిర నివాసాలంటూ లేక కాలువ గట్ల మీద, రొయ్యల చెరువుల కాడ వుంటూ జీవనం సాగించే వారిలో కొంతమందికి అసలు ఆధార్ కార్డులే లేవన్నారు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి . కొందరికి ఆధార్ కార్డులున్నా బర్త్ డేట్స్ వుండవన్నారు. ఈ సాంకేతిక సమస్యలు గిరి పుత్రుల చదువులకు ఆటంకంగా మారాయన్నారు. గిరిజన బిడ్డల సమస్య పరిష్కారినికై ఎమ్మెల్యే హోదాలో జిల్లా పరిషత్ సర్వసభ సమావేశలు మొదలు అసెంబ్లీ దాకా గిరిజన బిడ్డలు ఎదుర్కొంటున్న సమస్యను నాకు అవకాశం దొరికిన ప్రతి చోట ప్రస్తావించానన్నారు. గిరిజన బిడ్డల చదువులకు ఆటంకంగా మారిన ఆధార్ కార్డ్ అప్డేట్ సమస్య పై జిల్లా ఉన్నతాధికారులు స్పందించినట్లు ఆమె వెల్లడించారు. ఆధార్ అప్డేట్ సమస్యను స్పెషల్ కేస్ గా పరిగణించి ప్రత్యేక ఆధార్ సెంటర్స్ ఏర్పాటు చేసే దిశగా ఆదేశాలిచ్చారన్నారు.అధికారులు, స్థానిక టిడిపి నాయకులు ప్రత్యేక చొరవ తీసుకొని తీసుకొని ఇందుకూరుపేట మండలంలో గ్రామాల వారీగా గిరిజన పిల్లల వివరాలు సేకరించి దాదాపు 500 లకు పైగా పిల్లలకు సంబంధించిన ఆధార్ అప్‌డేట్కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇందుకూరుపేట మండలంలో వందలాది మంది గిరిజన బాల బాలికల చదువులకు సంబంధించి మార్గం సుగుమం చేయడంలో సహాయ సహకారాలు అందించిన అధికారులు నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలియ చేశారు. ఇందుకూరుపేట మండలంలో విజయవంతంగా పూర్తయిన గిరిజన పిల్లల ఆధార్ అప్‌డేట్స్ కార్యక్రమాన్ని కోవూరు నియోజకవర్గంలో అన్ని మండలాలలో నిర్వహిస్తామన్నారు. తనకు ముందస్తు శభాకాంక్షలు అందచేసిన గిరిజన పిల్లలు చదువులలో రాణించి ఉన్నత స్థాయికిఎదగాలనిఆశీర్వదించారు. బర్త్ సర్టిఫికేట్లు, ఆధార్ కరక్షన్ల ద్వారా తమ బిడ్డల బడి బాటకు మార్గం సుగమం చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కి గిరిజన విద్యార్థినీ విద్యార్థుల తల్లి తండ్రులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీ కృష్ణా రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, చెంచుకిషోర్ యాదవ్, జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి ఇందుకూరుపేట మండల ఎంపిడిఓ నాగేంద్ర, మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందినపలువుఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళల పెంపు సమస్యలపై

ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఉన్నత పాఠశాలల పనివేళలను మార్చాలనే ఆలోచన ఉపసంహరించుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తూ శాసన మండలి సమావేశంలో ప్రస్తావించిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉన్నత పాఠశాలల పనివేళలను ప్రస్తుతం నిర్వహిస్తున్న 09గం: నుండి 04గం కు బదులు గా క్రొత్త ప్రభుత్వం వచ్చిన వెంటనే 09 నుండి 05–వరకుపెంచుతూ నిర్ణయించి, అమలుకు ఉత్తర్వులు కూడా ఇవ్వడం జరిగింది. పాఠశాలల పని వేళలు ఇలా మార్చాలంటే విద్యార్థుల మానసిక స్థితి, అలానే సాయంత్రం 5 గంటల పైన సరైన రవాణా సౌకర్యం గురించి, బాలికలకు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం గురించి, మహిళా ఉపాధ్యాయుల సమస్యల గురించి, ప్రధానంగా విద్యార్థి తరగతి గదిలో ఎంత సమయం శ్రద్ధగా అభ్యసన జరిపే అవకాశం ఉన్నది అన్న అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది.దీనిపై విద్యావేత్తలు, మానసిక వేత్తలు, ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాల తో పాటు వివిధ రాష్ట్రాలలో అమలౌతున్న పని గంటలను పరిశీలించిన తరువాత మనము తీసుకున్న నిర్ణయం అంటే పాఠశాలల పనివేళలు 9 నుండి 5వరకు అన్నది గ్రౌండ్ లెవెల్ లో చాలా సమస్యలకు దారి తీసే అవకాశం ఉన్నది కావున ప్రస్తుతం అమలు అవుతున్న పాఠశాలల పని వేళలను మార్చకుండా యథాతథంగా అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.పది రోజులలోపు పనివేళల మార్పు ఉత్తర్వులను ఉపసంహరించుకునేందుకు సిద్ధపడుతున్న ప్రభుత్వం. .దీనికంటే ముందుగా మేనిఫెస్టో లో తెలియచేసిన ప్రకారం ప్రభుత్వం నుంచి కనీసం 25 % ఐఆర్ ను,పిఫ్, సరెండర్ లీవు బకాయిలను,డి ఏ అర్రియర్స్, పిఆర్సిఅర్రియర్స్ లను వెంటనే విడుదల చేసి ప్రభుత్వఉపాధ్యాయ,ఉద్యోగుల కు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.త

రవాణా శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర –కావలి : అమరావతిలోని సెక్రటేరియట్ లో గురువారం ఏపీ రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రి మదనపల్లి రాంప్రసాద్ రెడ్డిని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కలిసి కావలి నియోజకవర్గం లోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకరించవ లసిందిగా మంత్రిని ఎమ్మెల్యే కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించారు.

మాజీ ఎమ్మెల్యే అవినీతిపై విచారణ చేపట్టాలి

- జగనన్న ఇళ్ల స్థలాల కుంభకోణంపై సిబిసిఐడి విచారణ చేపట్టాలి
- అసెంబ్లీలో డిమాండ్ చేసిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర -కావలి : జగనన్న కాలనీల పేరుతో సేకరించిన 192 ఎకరాల భూ కుంభకోణం పై సిబిసిఐడి దర్యాప్తు చేపట్టాలని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అసెంబ్లీలో కోరారు. గురువారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో కావలి చాలా ప్రశాంతమైన నియోజకవర్గమని కానీ 2019 - 24 మధ్య కాలంలో విధ్వంసకర నియోజకవర్గంగా మారిందని తెలిపారు. జగనన్న కాలనీలు ఏర్పాటు చేయదలచిన ప్రాంతంలో కావలి మాజీ ఎమ్మెల్యే ముందస్తుగా రైతుల నుండి ఎకరా పొలంను కేవలం రూ.13 లక్షలకు కొనుగోలు చేసి తన డ్రైవర్లు, ఇంట్లో పని చేస్తున్న వారి పేరు మీద రిజిస్టర్ చేయించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సతీమణి, ఆయన కుమార్తె బ్యాంకు అకౌంట్ల నుండి డబ్బులు తీసి ఈ రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందన్నారు. ఇన్ సైడ్ ట్రేడింగ్ చేయడం జరిగిందని అన్నారు. రైతుల వద్ద నుండి ఎకరాను రూ.13 లక్షలకు కొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వానికి మాత్రం ఎకరాను రూ.50 లక్షలకు అమ్మడం జరిగిందని, భారీ అవినీతికి పాల్పడటం జరిగిందని తెలిపారు. ఈ వ్యవహారాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాటి జిల్లా కలెక్టర్ ను ట్రాన్స్ఫర్ చేయించడం జరిగిందని తెలిపారు. మొత్తం 8779 మంది లబ్ధిదారులు ఉండగా, కేవలం 1560 మాత్రమే కట్టడం జరిగిందని, మిగిలిన ఇల్లు ఇంకా పూర్తి చేయలేదని తెలిపారు. ఆ ఇళ్లలో కేవలం 15 మంది మాత్రమే చేరడం జరిగిందన్నారు. భారీ అవినీతి జరిగిన ఈ వ్యవహారంపై సిబిసిఐడి విచారణ జరిపించాలని కోరారు. అలాగే ఇది కొండ ప్రాంతమని, 11 అడుగుల మేర ఎత్తు ఉన్న ఈ ప్రాంతాన్ని చదును చేసి గ్రావెల్ను అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించారని తద్వారా సొమ్ము చేసుకోవడం జరిగిందని తెలిపారు. సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

బాల్య వివాహాల అవగాహన సదస్సు

విశాలాంధ్ర:-మనుబోలు: మనుబోలు మండలం పిడూరులో అంగన్వాడీల ఆధ్వ ర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాలు అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషియాలన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన అనారోగ్య బిడ్డలను జన్మనియాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. కనుక ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలు అరికట్టాలని సూచించారు. అదేవిధంగా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే తమకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ విజయలక్ష్మి, సూపర్వైజర్ రమణమ్మ, అంగన్వాడీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

హౌసింగ్‌లో వర్క్ ఇన్స్పెక్టర్ లేక ఇబ్బందులు

విశాలాంధ్ర -మనుబోలు: మనుబోలు మండల హౌసింగ్ లో ఇద్దరు వర్క్ ఇన్స్పెక్టర్ లో ఒకరు హౌసింగ్ లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని 19 పంచాయితీలో హౌసింగ్‌కి సంబంధించిన పనులు ప్రారంభం కావడంతో ఒక హౌసింగ్ ఇన్స్పెక్టర్ మాత్రమే విధులు నిర్వయించడం జరుగుతుంది దీంతో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పనులులలో జాప్యం ఏర్పడుతుంది. అంతేకాకుండా హౌసింగ్‌కు సంబంధించిన బిల్లింగ్ పనుల్లో కూడా ఆలస్యం అవుతుందని లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. గత కొద్ది నెలలుగా ఈ సమస్య హౌసింగ్ లో ఉన్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. ఈ విషయమై హౌసింగ్ ఎఇ భాస్కరరావును వివరణ కోరగా త్వరలోనే పిడి తో మాట్లాడి వర్క్ ఇన్స్పెక్టర్ నియామక దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

వెంకట్రావుమాస్టారుకి ఆత్మీయ వీడ్కోలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెం మండలంలోని అయ్యావారిపల్లి ప్రాథమిక పాఠశాలలో హెడ్మాస్టర్‌గా పనిచేస్తున్న అల్లాడి వెంకట్రావు కు ప్రధానో పాధ్యాయులు ముతకని హనుమంతురావు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ గురువారం నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పనిచేసి బదిలీపై ఒంగోలు దగ్గర ఎర్రజరలో పనిచేస్తున్న వెంకటరావు ఆత్మీయ సన్మాన చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు తన సొంత ఖర్చులతో మంచి రుచికరమైనటువంటి భోజనం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనుమంతు రావు మాట్లాడుతూ ఆయన పనిచేసేటువంటి ఎనిమిది సంవత్సరాల కాలంలో పాఠశాల విద్యార్థుల్ని అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఎన్నో విహారయాత్రలు అలాగే ఉత్తీర్ణ శాతాన్ని పెంచి పాఠశాలలో విద్యార్థులు నమోదు కార్యక్రమాన్ని కూడా ఎక్కువగా చేసినటువంటి వ్యక్తిగా ఆయన ఆ గ్రామానికి చేసిన సేవలు కొనియాడారు మరి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, పాఠశాల సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొని ఆయనకి ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

చలంచర్ల లో ముమ్మరంగా టిడిపి సభ్యత్వాలు

విశాలాంధ్ర - కావలి రూరల్: కావలి మండలం చలంచర్ల పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుర్రం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇంటింటికి వెళ్లి సభ్యత్వ నమోదులో ముమ్మర కృషి చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శర వేగంగా చేస్తున్నారు. ఈ సందర్భంగా గుర్రం సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి కుటుంబానికి వరంలాంటిది అన్నారు. అదేవిధంగా కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా టిడిపి సభ్యత్వ నమోదుకు ముందుకు వస్తు న్నారని తెలిపారు.కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఎంతో కృషి చేస్తున్నార న్నారు. అలాంటి మంచి నాయకుడు దగ్గర పనిచేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

పోలీసుల అదుపులో అక్రమంగా మద్యం విక్రేత

విశాలాంధ్ర- కావలి: అక్రమమద్యంఅమ్ముతున్న వ్యక్తిని కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీసులు వలపని పట్టుకున్న ఘటన బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామంలో చోటు చేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఎక్సైజ్ సీఐ ఎస్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బోగోలు మండలం పాత బిట్రగుంట గ్రామం ఎస్టీ కాలనీలో పాలకీర్తి కొండయ్య అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తు ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వులు అనుమతులు లేకుండా అక్రమ మద్యం చేస్తున్నాడని సమాచారం రావడంతో అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. అతని వద్ద 180 ఎం.ఎల్ హెచ్డి హాట్స్ డిజైర్ డీలక్స్ విస్కీ పది బాటిళ్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో సీఐ శ్రీనివాసులు, ఎస్సై ఎం దేవిక మరియు ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఎన్సిసి ఆఫీసర్ గుండాల నరేంద్రబాబు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు: నెల్లూరు నగరంలోని కే.ఎన్. ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల భక్త వత్సల నగర్ నందు 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్ సి సి సెకండ్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు గత పన్నెండేళ్లుగా ఎన్నో విశిష్ట సేవలు అందించి ఎన్ సి సి కమాండింగ్ ఆఫీసర్లు కెప్టన్ జి. ఎస్. యుగంధర్ రెడ్డి, లెఫ్టినెంట్ కమాండర్ వినయ్ రామచంద్రన్, ప్రస్తుత కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టెంట్ గణేష్ గొదం గవే, ప్రస్తుత గుంటూరు గ్రూప్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎస్. ఎం చంద్రశేఖర్ తదితర ఎన్ సి సి ఉన్నతాధికారులచే మన్ననలు అందుకున్నారు.

నరేంద్ర బాబు చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా గత సంవత్సరం ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్ గుంటూరు గ్రూప్ స్థాయిలో ఉత్తమ ఎన్సిసి అధికారిగా అవార్డును బహుకరించారు. గత సంవత్సరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీస్ పేరేడ్ మైదానంలో అప్పటి కలెక్టర్ అవార్డును అందించి అభినందించారు. 2024 నవంబర్ 24వ తేది ఎన్ సి సి దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి ఎన్ సి సి డైరెక్టరేట్ సికింద్రాబాద్ లోని మెహదీపట్నం నందు ఎన్ సి సి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ వి. మధుసూదన్ రెడ్డి నుంచిరాష్ట్రస్థాయిలో ఎన్సిసి నేవల్ యూనిట్ నుంచి ఉత్తమ ఎన్సిసి అధికారిగా గుండాల నరేంద్ర బాబు అవార్డుకు ఎంపికయ్యారని నేడు ఉత్తర్వులు విలువడ్డాయని 10ఆంధ్ర నావల్ యూనిట్ ఎన్సిసి నెల్లూరు లెఫ్టెంట్ కమాండర్ అండ్ కమాండింగ్ ఆఫీసర్ గణేష్ గొదంగవే తెలియజేసి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. సందర్భంగా కేఎన్ఆర్ నగరపాలక ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం విజయ ప్రకాష్ రావు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

మాచవరంలో మాలల చైతన్య సభ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందు కూరు నియోజకవర్గం మాలల చైతన్య సభలలో భాగంగా బుధవారం 81వ రోజు మాలల చైతన్య సభ కందుకూరు మండలం మాచవరం గ్రామం నందు మాలల చైతన్య సభ నిర్వహించగా మాలల చైతన్య సభకు మేడబలిమి శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్య అధితులుగా కందుకూరు నియోజకవర్గ మాల ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా రమేష్, మాల ఉద్యోగుల సంఘ సలహాదారులు డిసి హెచ్ మాలకొండయ్య మాల ఉద్యోగుల సంఘ కార్యదర్శులు మద్దులూరి రమణయ్య, గేరా సంగ్రామ్ వి.వి. పాలెం మండల కన్వీనర్ లింగాబత్తిన బాలాజీ, మదన గోపాలపురం గ్రామ కన్వీనర్ మన్నెం కిరణ్ ఆర్టీసి ఉద్యోగులు రమణ య్య, కందుకూరు నియోజకవర్గ కో -ఆర్డినేటర్ చనమాల కోటేశ్వరరావు లు ఎస్సీ రిజర్వేన్ల వర్గీకరణ, క్రిమిలేయర్ లను అమలు జరక్కుండా మాలలంతా ఐక్యతతో ఎదురు కోకపోతే మాలల మనుగడ ఈ దేశంలో అసాధ్యమని భవిష్యత్ తరాల కొరకు, భవిష్యత్ కార్యాచరణల కొరకు మాల లంతా ఏకమై రాజ్యాంగ పరిరక్షణ సాధన తో, రాజాధికారం వైపు అడుగులు వేయాలని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనలతో రాజ్యాం గ ఫలాల సాధనకై మనమంత ఐక్యతతో నేటి పాలకవర్గాలకు మాలల సత్తా చాటుటకై ఉద్యమాల్లో పాల్గొనాలని అలాగే నవంబర్ 24న కందుకూరులో జరుగు మాలల మహా గర్జన బహిరంగ సభకు మన మాచవరం గ్రామం నుండి వందలాదిగా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

THE NELLORE CO-OPERATIVE URBAN BANK LTD.

Regd. No. 2319
H.O: # 16/1245, Gandhi Nagar, Nellore-524001, Ph: 2326536
B.O. : # 25/2/702, Bus Stand Center, Vedayapalem- 524004, Ph: 2336536
IFSC: IBKL0337NCB, www.ncubnlr.org. e-mail: ncubnlr@ncubnlr.com, ncubnlr@gmail.com.

RECRUITMENT NOTIFICATION

Place: Nellore
Date:22.11.2024

The Nellore Co-operative Urban Bank Ltd., Nellore invites applications for filling up the post of **Chief Executive Officer** who have retired as an Officer in National/Commercial Banking as detailed under recruitment.

Sl. No.	Name of the Post	No. of Vacancies
1	Chief Exicituve Officer.	1

Eligibility:

1. The person shall be a graduate, with
   (a) CAIIB / DBF / Diploma in Co-operative Business Management or equivalent qualification; or
   (b) Chartered / Cost Accountant; or
   (c) Post graduate in any dicipline.

Age Limit: The person may preferably not be less than 35 years of age and not more than 70 years of age at the time of appointment.

Experience: The person shall have at least 8 years work experience at the Middle/senior level in the banking sector.

Interested candidates who fulfill the above Fit and Proper criteria, and are placed at overall general superintendence, direction and control of the Board of Director (BoD). The candidates are advised to submit application forms to the Bank within the seven days of this notification of publication date.

Note: Knowledge of banking, Co-Operative Banking, Experienced in Computers Administration and Retired as an Officer from SBI may be considered as an advantage.

Sd/-Arigela Nagendra Sai, B.A., B.L.,
Chairman, Ph: 9866187036
(WITH THE RECOMMENDATION OF NOMINATION AND REMUNERATION COMMITTEE)

షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మనుబోలు: మను బోలు గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహిం చారు. మధ్యాహ్నం అన్నప్రసాద సమర్పణ కార్యక్రమం చేశారు. అర్చ కులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమాలకు ఉభయ దాతలుగా మనుబోలు గ్రామానికి చెందిన చిట్టమూరు అనసూయమ్మ జ్ఞాపకార్థం కుమార్తె, అల్లుడు చెన్నై నగరానికి చెందిన చిల్లకూరు నిర్మలమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ చిల్లకూరు ముద్దు కృష్ణారెడ్డి దంపతులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ పూజల లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం

24నాబ్రాహ్మణవనసమారాధన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: నెల్లూరు నగరంలోని జర్నలిస్టు భవనం నందు జిల్లా బ్రాహ్మణ సేవాసంఘాలసమితిగురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గుడ్డదొన వాసుదేవరావు మాట్లాడుతూ కార్తీకమాసం మహా రుద్రాభిషేకం, బ్రాహ్మణ వన సమారాధన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుంచి అష్టలక్ష్మి దేవస్థానం శ్రీకృష్ణ యోగమందిరము కొండాయపాలెం గేట్ సుజాతమ్మ కాలనీ దర్గామిట్ట నెల్లూరు నందు కార్తీక దామోదర మహా రుద్రాభిషేకం 516 మంది బ్రాహ్మణ దంపతులచే సామూహిక రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతము బ్రాహ్మణ వన సమారాధన జరుగుతుందని తెలియ జేశారు. పై కార్యక్రమంలో పాల్గొన్న బ్రాహ్మణ దంపతులకు మండపారాధన వస్త్రము అన్నవరంస్వామివారి రూపు, స్వామివారి ప్రసాదము అక్షతలు సంఘంవారు సమకూర్చగలరు. పై పూజా కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా మహిళా విభాగ కార్యవర్గ సభ్యులు,జిల్లా అర్చక సమాఖ్య కార్యవర్గ సభ్యులు, జిల్లా యువజన విభాగ కార్యవర్గ సభ్యులు, జిల్లా అర్చక పురోహిత కార్యవర్గ సభ్యులు, జిల్లా అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు జిల్లాలో ఉన్న యావన్మంది బ్రాహ్మణులు పై కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుచున్నాము.శ్రీ రమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొను దంపతులు సాంప్రదాయ దుస్తులతో పూజకు విడి పుష్పములు, పంచ పాత్ర, ఉద్ధరిణి, హరివేణము కలిశముచెంబుతెచ్చుకోవలెను వ్రతములో పాల్గొను దంపతులకు ఎలాంటి రుసుము లేదు. పూజా సామాగ్రి సంఘము వారు సమకూర్చేదరు. పై కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇసుకపల్లి కామేశ్వరప్రసాద్, కోశాధికారి దుద్దుకూరు రమేష్,మహిళ విభాగ అధ్యక్షురాలు ఐ.జయలక్ష్మి,సెక్రెటరీ సురభి.ఉమాదేవి, ఉపాధ్యక్షులు ప్రతిభారాణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర -నెల్లూరు: మండల కేంద్రంలోని గ్రంథాలయం లో ఈ నెల 14తేదీ నుండి నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పలు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, తదితర పోటీలు పరీక్షలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని ఆరవ తరగతి అభ్యసిస్తున్న ఎస్కే మదీహా మొదటి, కె శాన్విక ద్వితీయ, 8వ తరగతి అభ్యసిస్తున్న ఎస్డి ఉమన్ గని ద్వితీయ, పి.నిరీక్ష తృతీయ బహుమతి కైవసం చేసుకున్నారు. వీరి ఇరువురిని గ్రంథాలయ అధికారి నారాయణ అభినందించి విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి తగు మెలకువలతో కూడిన విద్యను బోధిస్తూ వారిని సరైన మార్గంలో నడిపిస్తున్న ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

సూపర్ సిక్స్‌కు బడ్జెట్లో మొండి చెయ్యి

ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు :ఎన్నికల్లో హామీలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్లో మొండి చేయి చూపించారని ఎమ్మెల్సీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ నియోజకవర్గ ఇన్చార్జి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. నెల్లూరు నగరంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమ య్యార న్నారు. అందుకు తగిన బడ్జెట్ కేటాయింపులు కూడా జరపలేదన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో మైపాడు రోడ్డును సుందరంగా తీర్చిదిద్దిన నేటి అధికార పార్టీ మంత్రి పొంగూరు నారాయణ రహదారి ఇరువైపుల ఆక్రమణలకు తెర లేపారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పేర్నాటి కోటేశ్వర్ రెడ్డి, ఖలీల్ అహ్మద్, ఊటుకూరు నాగార్జున, వేలూరు మహేష్, నీలి రాఘవరావు, మొగలపల్లి కామాక్షి దేవి పాల్గొన్నారు

రైతుల అభివృద్ధి కి ప్రభుత్వం పెద్దపీట

మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు ఆరికట్ల

రైతులకు బిందు మరియు తుంపర్ల సేద్య పరికరాలు పంపిణీ

విశాలాంధ్ర -నెల్లూరు:

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసి రాయితీతో డ్రిప్పు పరికరాలను సకాలంలో అందించడం అభినందనీయం అని "టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు, మాజీ అధ్యక్షులు శాఖమూరి నారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని మర్రిపాడు, అల్లంపాడు గ్రామాల్లోని రైతులకు 90% రాయితీతో మరియు 55 శాతం రాయితీతో తుంపర్ల సేద్య పరికరాలను సుధాకర్ పివిసి ప్రొడక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డ్రిప్పు పరికరాలను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఏపీఎంఐపీ , పీడీ, బి.శ్రీనివాసులు, ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్ నాయుడు మరియు మాజీ మండల కన్వీనర్ శాఖమూరి నారాయణ,ఆత్మకూరు హెచ్ ఓ రాజశేఖర్, వ్యవసాయ అధికారి రామ్మోహన్ డ్రిప్పు పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రైతులను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు. ప్రస్తుతం సీజన్ లో రైతులకు సరిపడా ఎరువులు కొరత లేకుండా చూడాలని ఇటీవల అధికారులకు మంత్రి తెలిపారని చెప్పారు. రైతు కుటుంబంలో జన్మించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రైతుల పక్షపాతి అని"పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీ. ఏ. ఏ రుక్మిణి, లహరి, పవన్ కళ్యాణ్, యఫ్. సి. ఓ ఉపేంద్ర రైతులు పాల్గొన్నారు.

రుద్రకోట అయ్యప్ప స్వామి దేవాలయంలో

అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం

విశాలాంధ్ర- కావలి రూరల్: రుద్రకోట గ్రామంలో నేషనల్ హైవే ప్రక్కన నిర్మితమైన " శ్రీ హరిహర సుత శ్రీ అయ్యప్ప స్వామి వారి దేవస్థానము " వద్ద ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మాల ధారణ స్వాములకు "అన్న ప్రసాదములు" అందించే కార్యక్రమాన్ని ఈ నెల అనగా నవంబర్ 14 వ తేదీ నుండి " శాశ్వత అన్నదాతల "సహాయ సహకారములతో అయ్యప్ప మాలదారుల స్వాములకు ఆలయ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్క మాలధారణ చేసిన స్వాములు వినియోగించుకుని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని రుద్రకోట అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.కావున శాశ్వత అన్నదాతలు, రుద్రకోట మరియు పరిసర ప్రాంతాల భక్తులు అందరూ ముందుకు వచ్చి , సహాయ సహకారములు అందించి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకుని పోయి విజయవంతం చేయవలసిందిగా కమిటీ నిర్వాహకులు కోరారు.

గ్రామాల్లో 104 సేవలు

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి మండలం అడవి లక్ష్మీపురం పంచాయతీలో గురువారం తుమ్మలపెంట, సర్వాయిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 104 అంబులెన్స్ వైద్య సేవలు అందించారు. సర్వాయిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రతిమా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైద్య సేవలు అందించారు. పాఠశాలలోని చిన్నారులకు వైద్య పరీక్షలు చేశారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బిపి షుగర్ పరీక్షలు అదేవిధంగా సీజనల్ వ్యాధులు పొంచి ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య సేవలు పొందిన అందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ మెడికల్ క్యాంపులో హెల్త్ అసిస్టెంట్ మధు, ఎంఎల్ హెచ్ ఆర్ భాను ప్రకాష్, ఆశా కార్యకర్త లక్ష్మీ సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే మత్స్యకారుల అభివృద్ధి

విశాలాంధ్ర-ముత్తుకూరు : గతంలో టిడిపి ప్రభుత్వం హయాంలోని మత్స్యకారుల సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగిందని టిడిపి సర్వేపల్లి నియోజకవర్గం మత్స్యకారుల సంఘం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు తెలిపారు. గురువారం జాతీయ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగింది అన్నారు. నిత్యం సముద్రం మీదే ఆధారపడి జీవించే మత్స్యకారులు తమ జీవనోపాధిక అవసరమైనటువంటి నాటు పడవలు, ఫైబర్ బోట్లు, నాలుగు చక్ర వాహనాలు, మూడు చక్రాల వాహనాలు, వలలు, ఐస్ బాక్సులు, టీవీఎస్ ఎక్సెల్ లు, ఫైబర్, మరబొట్లకు డీజిల్ సబ్సిడీ వంటి పథకాలను పొందడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో మత్స్యకారులకు ఒక్క పథకం కూడా అమలు చేయలేదని ఆయన దుయ్యబెట్టారు, జువ్వలదిన్నె వద్ద ఫిషింగ్ హార్బర్ కూడా ఆనాడు పూర్తిస్థాయిలో సర్వేలు నిర్వహించి పనులు ప్రారంభించినది టిడిపి ప్రభుత్వమేనని ఆయన గుర్తు చేశారు. అలాగే గత వైసిపి ప్రభుత్వం కృష్ణపట్నం పోర్టుకు సమీపంలో ఉన్న కృష్ణపట్నం గ్రామంలో కూడా మత్స్యకారులకు ఫిషింగ్ ల్యాండ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది తప్ప దానిని నిర్మించిన దాఖలాలు లేవన్నారు. తిరిగి ప్రస్తుతం ఎండీఏ కూటమి ప్రభుత్వం కూడా మత్స్యకారుల సంక్షేమానికి అవసరమైనటువంటి, వారి జీవన విధానానికి అవసరమైనటువంటి పథకాలను తిరిగి ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతుందని ఆయన తెలిపారు.

నత్తనడకగా రైల్వేస్టేషన్‌లో లిఫ్ట్ నిర్మాణ పనులు

విశాలాంధ్ర -కావలి: కావలి పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో నిర్మిస్తున్న లిఫ్ట్ నిర్మాణ పనులు నత్తనడకగా సాగుతున్నాయి. ఆరను నెలల నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, నేటికీ కట్టుబడి పనులు కూడా పూర్తి కాలేదు. కట్టుబడి పనులు పూర్తి అయిన తర్వాత విద్యుత్ పనులు, లిఫ్ట్ ఏర్పాటు పనులు మరో నెల రోజు సమయం పడుతోంది. కానీ కట్టుబడి పనులు తీవ్ర జాప్యం జరుగుతుండటంతో లిఫ్ట్ ప్రయాణీకులకు అందుబాటులోకి ఎప్పుడు వస్తుందో అనేది ఇతిమిద్ధంగా తెలియడం లేదు. కాగా లిఫ్ట్ సౌకర్యాం లేకపోవడంతో ప్రయాణీకులు రైల్వె స్టేషన్‌లో పట్టాలు దాటుతూ ప్రాణాలు కోల్పోతున్నారు.అయిన్పటికీ రైల్వేశాఖ లిఫ్ట్ నిర్మాణ పనులు త్వరిగతిన పూర్తి చేయాలనే విషయంలో నిర్లక్ష్యంగా ఉండటం పట్ల ప్రయాణీలకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా రైల్వేస్టేషన్ నాలుగు ఫ్లాట్ ఫారంలకు తోడు కొత్తగా రెండేళ్ల కిత్రం మరొకటి నిర్మించారు. కొత్తగా నిర్మించన ఫ్లాట్‌ఫారంకు నెంబర్ ఒకటి అని బోర్డు పెట్టారు. పాత నాలుగు ఫ్లాట్ ఫారాలకు 2,3,4,5 బోర్డులు పెట్టారు. అయితే రైళు రాకపోకలు గురించి ప్రయాణీకులకు సమాచారం తెలియజేసే సందర్భంగా చేసే మైక్ అనౌన్స్‌మెంట్‌లో మాత్రం 2 నెంబర్ ఫ్లాట్ ఫాం ను 1 గా, 3 ను 2 గా, 4 ను 3 గా , 5 ను 4 వ నెంబర్ ఫాట్ ఫాం గా అనౌన్స్ చేస్తున్నారు. దీంతో రైలు ప్రయాణీలకులు హడావుడిగా ఫ్లాట్‌ఫారంలు మారుతూ అవస్థలు పడుతున్నారు. కేవలం అనౌన్స్ చేసే వారి నిర్లక్ష్యం వల్ల జరుగుతున్న ఈ అసౌకర్యాన్ని కూడా రైల్వే అధికారులు సరిద్దిడం లేదని ప్రయాణీలకులు మండిపడుతున్నారు.

ఆదినారాయణకు కాకాణి పరామర్శ

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి నియోజక వర్గం, మను బోలు మండలం, కట్టువ పల్లి గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గుండాల ఆదినారాయణ ఇటీవల ప్రమాద బారిన పడి, కాలికి గాయమై శస్త్ర చికిత్స చేయుంచుకున్న విషయాన్ని తెలుసుకొని ఇంటికి వెళ్లి మాజీ మంత్రివర్యులు మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. తనకు అత్యంత ఆప్తుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎల్లవేళలా మద్దతునిచ్చే ఆదినారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కొమ్మలపూడి సర్పంచ్ వేణుగోపాల్, వినోద్, పాండు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

పెనుశిల లక్ష్మినరసింహాస్వామి పుణ్య క్షేత్రంకు

మౌలిక వసతులు ఏర్పాటుకు కృషి చేయాలి: ఎంఎల్‌ఏ

విశాలాంధ్ర- రాపూరు: రాపూరు మం డలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన లోవెలసిన శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రంకు మౌలిక వసతులు ఏర్పా టుకు కృషి చెయ్యాలని వేంకటగిరి నియోజక వర్గ శాసన సభ్యులం శాస నసభలో మాట్లాడారు. రాపూరు మండలంలో ఉన్నటువంటి పెనుశీల లక్ష్మీనరసింహాస్వామి దేవస్థానంకు నెల్లూరు రాయలసీ మ,ప్రకాశం జిల్లాల నుండే కాకుండా వివిధ రాష్ట్రాలనుండి వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది, స్వామి వారి దేవస్థానంకు సంవత్స రంకు 12 నుండి 12.1/2 కోటి రూ పాయలు రాబడి ఉంటుంది.భక్తుల మనోభావాలకు తగ్గట్టుగా కనీస మౌలికవసతులు కల్పించడం వలన భక్తుల సందర్శన ఎక్కువగా ఉం టుంది, దీనిద్వారా పర్యాటక రంగా న్ని పెంపొందించుకొనే అవకాశం ఉంటుంది అని తెలిపారు దేవస్థా నంకు అవసరమైన మౌలికవసతు లు దేవస్థానం తరుపున వసతి గృహాలు ఏర్పాటు ఆదురుపల్లి - పెంచలకోనకు డబుల్ రోడ్డు ఏ ర్పాటు కొండపై నుండి వచ్చే జలపా తంకు చెక్ డ్యామ్ ఏర్పాటు, పార్కు ఏర్పాటు, భోజనం శాల 1000 మం ది కూర్చునే పునరుద్ధికరించటం పోలీస్ చెక్ పోస్ట్ బిల్డింగ్, విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు మరియు మొ దలగు వసతులు ఏర్పాటు చేయ్యాలని శాసనసభలో మాట్లాడారు.

జిల్లా పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలి:జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : జిల్లా పారిశ్రామికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ సంబంధిత అధికారులను కోరారు.గురువారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా పారిశ్రామిక ఎగుమతి ప్రోత్సాహక కమిట సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వివిధ పరిశ్రమలకు సంబంధించిన భూసమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా జిల్లాకు మంజూరైన క్లస్టర్ల సమస్యలపై దృష్టి సారించి, తొందరలో గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ప్రింటింగ్ నోట్‌బుక్ తయారీ క్లస్టర్‌కు సంబంధించి రెవిన్యూ, అటవీ శాఖ అధికారులు ఉమ్మడి తనిఖీలు నిర్వహించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వివిధ శాఖల్లో పెండింగ్లో ఉన్నఅనుమతులను పరిష్కరించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధానమంత్రి ఉద్యోగ కల్పన పథకం ద్వారా గ్రామీణ ప్రాంత యువతను ప్రోత్సహించాలన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన చర్యలు వేగవంతంగా తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఈనెల 29 నుండి జిల్లాలో ఎమ్ఎస్ఎంఇ సర్వే నిర్వహించుటకు క్షేత్ర సాయిసిబ్బందికి తగు శిక్షణనివ్వాలన్నారు.ఈ సమావేశంలో డిఐసి జియంమారుతి ప్రసాద్, ఎపిఐఐసి జెడ్ యం శేఖర్ రెడ్డి, నెల్లూరు ఆర్ డి ఓ అనూష, డిపిఓ శ్రీధర్ రెడ్డి, డ్వామా, డిఆర్‌డిఎ,ఎపి యంఐపి పిడిలు గంగా భవాని, నగరాజ కుమారి, శ్రీనివాసులు, కార్మిక శాఖ డిసి వెంకటేశ్వర్లు, సభ్యులు ఏపీకే రెడ్డి, భక్తవత్సలం, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ భూముకు దొంగ పట్టాలు సృష్టించినవారిపై

క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

-రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు: ఎస్సీ భూములు ఆక్రమించుకొని దొంగ పట్టాలు సృష్టించుకున్న నెట్టెం సునీత భర్త వెంకటేశ్వర్లు నాయుడు పైన ప్రభుత్వ చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి అని డిమాండ్ చేస్తూ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కె షానవాజ్ డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ మండలం మునుముడి రెవెన్యూ, కొమ్మరపూడి గ్రామంలో సర్వేనెంబర్ 725/3లో య:0:72 సెంట్లు, 730/4లో య:0:07 సెంట్లు, 732/22లో య:0:42 సెంట్లు, మొత్తం విస్తీర్ణం య : 1:21 సెంట్లు భూమి, (రికార్డ్ నెంబర్:- ఎఫ్ ఎస్ నెంబర్: 36/1408), లో గల భూమి కాకి సుబ్బరత్నమ్మ భర్త బోడయ్య పేరు మీద డి-పట్టా, ప్రభుత్వం మంజూరు చేసినారు. వారి తదనంతరం వారసులు లేనందు, వారి బాగోగులు చూసిన కాకి నాగరత్నం అనువారిని వారసులుగా రాతపూర్వకంగా రాసి ఇచ్చినారు. కానీ పైన తెలిపిన సర్వే నెంబర్లు గల భూమిని అదే గ్రామానికి చెందిన నెట్టెం సునీత భర్త వెంకటేశ్వర్ల నాయుడు ఆక్రమించుకొని దొంగ పట్టాలు సృష్టించుకుని దౌర్జన్యం చేస్తున్నారు. కాకి. నాగరత్నం ప్రభుత్వ అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా ఫలితం లేకుండా పోయింది.ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి ఎస్సీ భూములు ఆక్రమించుకున్న నెట్టెం సునీత భర్త వెంకటేష్ నాయుడు పైన తగు చర్యలు తీసుకొని వారి పేరు మీద ఉన్న దొంగ పట్టాలను రద్దుపరిచి, కాకినాగరత్నానికి పట్ట మంజూరు చేయవల సిందిగా ప్రభుత్వ అధికారుల తగిన చర్యలు చేపట్టాలన్నారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసం చేసాడు

రోడ్డున పడ్డ అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన ఓ కుటుంబం

కావలి కేటుగాడు ఘరానా మోసం

విశాలాంధ్ర- కావలి రూరల్: కావలి పట్టణానికి చెందిన ఓ కేటుగాడు మాయ మాటలు నమ్మి ఓ కుటుంబం మోసపోయింది. పైసలు ఇస్తే పైసలు వచ్చే కొలువు ఇప్పిస్తానని నమ్మబలికాడు. ఆ కేటుగాడు మాయమాటలు నమ్మి అప్పు చేసి మరీ 5000 రూపాయలు ఇచ్చారు. కావలికి వస్తే చాలు మీకు మంచి ఉద్యోగం ఇప్పిస్తానని బురిడీ కొట్టించాడు. తీరా కావలికి వచ్చి ఆ కేటుగాడికి ఫోన్ చేస్తే అసలు విషయం ఆ కుటుంబ సభ్యులకు తెలిసింది. మోసపోయామని లబోదిబోమంటూ కావలి ఆర్డిఓ వంశీకృష్ణని ఆశ్రయించారు. గురువారం అ కేటుగాడు మోసం వెలుగు చూసింది. బాధితులు తెలిపిన వివరాలు మేరకు అల్లూరు సీతారామరాజు జిల్లా మంచంపుట్ట మండలం గంపరాయి గ్రామస్తుడు కర్రేగొర్ల నాగేశ్వరావుకు కావలి పట్టణానికి చెందిన యం. చందు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికాడు. అతని మాటలను నమ్మి కుటుంబంతో సహ కావలికి వచ్చాము. తన వద్ద ఉన్న 5000 రూపాయిలు ఖర్చు చేయించి (మందు తగడానికి, తినడానికి) వాడుకున్నాడు. తీరా కావలికి వచ్చేసరికి ఇప్పుడు సమాధానం చెప్పకుండా వెళ్ళిపోయినాడని ఆ కుటుంబం వాపోయారు. ఆ కేటుగాడు మాటలు నమ్మి మోసపోయమని లబోదిబోమ%శీ%టు గుండెలు బాదుకుంటూ కుటుంబంతో సహా రోడ్డున పడ్డారు.వారు తిరిగి వారి స్వగ్రామం కు వెళ్లడానికి కూడా చేతిలో సిల్లిగవ్వ కూడా లేదు. దిక్కుతోచని పరిస్థితిలో కావలి ఆర్డీవో వంశీకృష్ణని ఆశ్రయించి తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పారు. దానికి స్పందించిన ఆర్డిఓ కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ కు వారిని వారి స్వగ్రామంకు వెళ్లేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. మోసపోయిన ఆ కుటుంబం సభ్యులకు కావలి ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ అండగా నిలబడ్డారు. ఆ కుటుంబానికి భోజనం పెట్టించాడు. రైలు టిక్కెట్లు తెప్పించి ఆ కుటుంబానికి ఇప్పించాడు. అంతేకాకుండా వారు ఊరికి వెళ్లడానికి దారి ఖర్చులకు కొంత నగదును సాయం చేసి పంపించాడు. మంచి మనస్సున్న ఎమ్మార్వో గా శ్రావణ్ కుమార్ పై కావలి ప్రజలు ప్రశంసలు జల్లు కురిపించారు.

రెవిన్యూ ఆఫీస్ ప్రాంగణంలో

పెట్రోల్ బంక్ నిర్మాణం సరైనది కాదు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : కందుకూరు రెవెన్యూ ఆఫీస్ ప్రాంగణంలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయాలని పలువురు చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ కందుకూరు నియోజక వర్గం అభివృద్ధి మండలి ఆధ్వర్యంలో గురువారం కందుకూరు మండల తహసీల్దార్ ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. పెట్రోల్ బంకును దాదాపు పదికి పైగా ప్రభుత్వ ఆఫీసులు ఉన్న ప్రాంగణంలో నిర్మించాలని తీవ్ర ప్రయత్నం చేయటం సరైనది కాదన్నారు. ప్రభుత్వ అధికారులు చెబుతున్నట్లు రెవెన్యూ పరిధిలోని ఈ బంకును నిర్మించాలని అనటం ఆక్షేపనీ యమని కందుకూరు నియోజక వర్గ అభివృద్ది కమిటీ సభ్యులు తోకల వెంకటేశ్వర్లు, పులిచర్ల. సుబ్బారెడ్డి, ముప్పవరపు కిషోర్ తదితరులు పేర్కొన్నారు. పెట్రోల్ బంకు నిర్మాణం వలన ప్రభుత్వ

ఆఫీసుల కార్యకలాపాలకు తీవ్ర విఘాతం కలుగుతుంది. అదే విధంగా శతాబ్దాల చరిత్ర కలిగిన చెట్లను నరకడం వల్ల పర్యావరణానికి తీవ్రమైన హాని ఏర్పడుతుంది. ముఖ్యంగా నిత్యం రద్దీ ట్రాఫిక్ ఉన్న ఓవీ రోడ్డుకి ఆనుకుని ఉన్నటువంటి ఈ ప్రాంతంలో పెట్రోల్ బంకు నిర్మాణం చేయటం వలన చుట్టూ ప్రభుత్వ ఆఫీసులకు గాని నివాస ప్రాంతాలకు గాని దగ్గరలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గాని రక్షణ ఉండదు. నిత్యం ట్రాఫిక్ వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడి పాదాచారులకు సురక్షితము లేకుండా పోతుందని, రోడ్డు సైడ్ ఉన్న చిరు వ్యాపారుల జీవనోపాధి కోల్పోతారని అభివృద్ధి మండలి ఆక్షేపిస్తుంది.